ఈనాడు
epaper.eenadu.net

# మెట్రోరైలు ఎండీగా ఎన్వీఎస్‌రెడ్డి పునర్నియామకం



ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) ఎండీగా ఎన్వీఎస్‌రెడ్డిని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మెట్రో రెండోదశ 'ఏ' భాగం పనులు ప్రారంభించాల్సి ఉండటం, 'బి' భాగం పనులు ప్రణాళిక దశలో ఉండటంతో ఆయన సేవలు అవసరమని భావించిన ప్రభుత్వం పునర్నియామకం చేపట్టింది. ఆయన పదవీ కాలాన్ని ఏప్రిల్ 1 నుంచి ఏడాదిపాటు పొడిగిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. వేర్వేరు ప్రభుత్వ విభాగాల్లో పదవీ విరమణ తర్వాత కొనసాగుతున్న అధికారులు, సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రభుత్వం మార్చి 28న ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మెట్రో రైలు సంస్థ నుంచే 28 మంది అధికారులు ఉద్వాసనకు గురయ్యారు. వీరిలో ఎన్వీఎస్‌రెడ్డి ఇప్పటికే నియమితులు కాగా.. మిగతా అధికారుల్లో ఎంత మందికి మళ్లీ అవకాశం ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది.

Date : 10/04/2025 EditionName : GREATER HYDERABAD
PageNo :